అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వివిధ రంగాలలో ప్రతిభ చాటిన 5 నుండి 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ - 2025 అవార్డులు ప్రదానం చేస్తునట్టు ఐసీడీఎస్ పీడీ బి.సక్కుబాయి తెలిపారు. ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకునే బాలబాలికలు ఆన్‌లైన్‌లో awards.gov.in వెబ్ సైట్ ద్వారా జూలై 31 లోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. నూతన ఆవిష్కరణలు, సోషల్ సర్వీస్, ప్రకృతి, క్రీడలు, కళలు సాహిత్యం, సైన్స్ అండ్ టెక్నాలజి రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలలకు వ్యక్తిగతంగా అందజేయబడుతుందని తెలిపారు.

చిన్న పెద్దులు మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన వరికుప్పల చిన్నపెద్దులు అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ మంత్రులు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ ఇటీవల మృతి చెందడం పట్ల మంగళవారం పలువురు మాజీ మంత్రులు రవీంద్ర కుమార్‌ను ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గువ్వల బాలరాజు, గాదరి కిషోర్, శేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, కంచర్ల కృష్ణా రెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, బాలరాజు యాదవ్, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు రవీంద్ర కుమార్‌ను పరామర్శించారు.

ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- మే 28 29 30 తేదీలలో ఉపాధిహామీ చట్టం రక్షణకు మండల సదస్సులు
- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్యకోరారు. మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో బొజ్జ చినవెంకులు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ చట్టరక్షణ కోసం ఈనెల 28, 29, 30వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా మండల సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఈ సదస్సులో వేలాది మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు గురించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని మోడీ విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పనిదినాలు తగ్గిపోయాయని



గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధిపై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. 2014 ఎన్నికల ముందు మోడీ స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి భారతీయుల అకౌంట్‌లో ఒక్కొక్కరికి రూ.15 లక్షలు వేస్తానని చెప్పి ఎన్నికల్లో వాగ్దానం చేసి పదేండ్లు గడిచినా ఓట్లు వేయించుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో గెలిచాక ఒక్కరి అకౌంట్లో ఒక రూపాయి వేసింది లేదని విమర్శించారు. మతం పేరుతో కాలం వెళ్ళదీస్తున్న మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనం తెచ్చింది లేదన్నారు. కనీసం నల్లధనాన్ని దాచుకున్న వారి పేర్లను బయట పెట్టలేదని, మతం పేరుతో దేశంలో ఉన్న 8శాతం శాతం హిందువులను మోసం చేస్తూ జీఎస్టీ పేరుతో నిత్యావసర సరుకులపై, పాలప్యాకెట్లపై, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి, అచ్చేదిన్ ఆయేగా అని చెప్పిన మాటలు ఏమాయ్యాయని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఈ దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని నిర్మూలిస్తానని చెప్పిన ఆయన అధికారంలోకి వచ్చేనాటికి 2:30 కోట్ల నిరుద్యోగులు ఈరోజు రూ.14 కోట్లకు పెరిగిపోయారని ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకపోగా ప్రభుత్వరంగ సంస్థలు లాభాల్లో నడుస్తున్న పరిశ్రమలన్ని మూత వేసి సుమారు 18 1/2 కోట్ల మందిని నిరుద్యోగుల్ని తయారుచేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28, 29 30 తేదీల్లో జరుగు ఉపాధిహామీ చట్ట రక్షణ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారిఐలయ్య, జిల్లా నాయకులు దండెంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, కంబాలపల్లి ఆనంద్, మన్నె భిక్షం, గుడుగుంట్ల రాములు, చింతపల్లి లూర్దుమారయ్య, గండమల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

పాటి అనసూయకు నివాళులర్పించిన చెరుపల్లి, జూలకంటి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఈనాడు దినపత్రిక చిట్యాల విలేకరి పాటి మోహన్‌రెడ్డి తల్లి పాటి అనసూయ (92) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాలలో మంగళవారం వారు అనసూయ మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనసూయ కుమారులు మాధవరెడ్డి, మోహన్‌రెడ్డిలతో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాటి అనసూయ, ఈశ్వరయ్య దంపతులు ఇరువురు చిట్యాలలో జరిగిన వ్యవసాయ, హమాలీ కార్మికుల పోరాటాలకు అండగా ఉన్నారని కొనియాడారు. చిన్న కుమారుడు మోహన్‌రెడ్డి ఈనాడు పత్రికా విలేకరిగా సుదీర్ఘ కాలం తమ సేవలు అందిస్తుండగా, పెద్ద కుమారుడు మాధవరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య సరోజ, నాయకులు పామనుగుండ్ల అచ్చాలు, శీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బైక్ యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చండూరు

వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గంలో పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ గెలుపు కోసం నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లాలో భారీ బైక్ యాత్ర విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల నాయకులు సుమన్ కోరారు. మంగళవారం ఆయన స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్రలో ముఖ్యఅతిథులుగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ హాజరు కానున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు,పూలే, అంబేద్కర్, కాన్షిరామ్ ల వారసులు ఈ యాత్రలో పాల్గొనాలని కోరారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించండి

నవతెలంగాణ-దేవరకొండ

ఎమ్మెల్సీ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపి ంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య పిలుపు నిచ్చారు. మంగళ వారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక విలువలు ప్రజాస్వామ్యం కోసం ఇండియా కూటమి భాగస్వామ్యమైన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిందని వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బిజిలీ లింగయ్య, మలిగిరెడ్డి పర్వత రెడ్డి, ఓడపల్లియాదగిరి, నల్ల శ్రీను, బుడిగ వెంకటేష్, ఖమ్మంపాటి ఆంజనేయులు, ఎండి రహీం, ఎక్బాల్ వలీ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆరునెలల్లో కాంగ్రెస్ ఇచ్చింది గాడిద గుడ్డే

- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-హాలియా



ఉద్యోగాలు ఇచ్చామంటూ సీఎం రేవంత్ రెడ్డి బొంకు తున్నాడని, గడిచిన 6 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గాడిద గుడ్డేనని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా మంగళవారం హాలియాలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊసరవెల్లి రంగులు మార్చినట్లే సీఎం రేవంత్ రెడ్డి మాటలు మారుస్తున్నాడని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గత పదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేసిందని అన్నారు. రాష్ట్రంలో రూ. 3. 5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి దేశానికి 5.5 శాతం జీడీపీ కి సహకరించినట్టు తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య కేవలం 1.8 శాతం మాత్రమే ఓట్ల తేడా ఉందని, సీట్లలో కాంగ్రెస్ పార్టీకి 25 సీట్లు అధికంగా వచ్చాయని వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును అధికారానికి వచ్చిన నెలలోపే కేఆర్ఎంబీకి అప్పగించాడని, ఈ విషయంపై మాజీసీఎం కేసీఆర్ ప్రశ్నిస్తే తాము సంతకం చేయలేదని నమ్మబల్కుతున్నాడని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ షరతుకు లొంగనోడు మాట మాటకు ఉత్తరాలు ఎందుకు రాస్తున్నాడని ప్రశ్నించారు. ఉన్నత విద్యావంతుడైన రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు పట్టభద్రులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుక అవుతారని తెలిపారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి విశ్రాంత ఐజి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాదారు. పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం సీ కోటిరెడ్డి, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్, కర్నే ప్రభాకర్, ఇస్లావత్ రామచంద్రనాయక్, రాజీవ్ సాగర్, విజయేందర్ రెడ్డి, కడారి అంజయ్య, ఎంపీపీలు సుమతి జయమ్మ, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, నల్లగొండ సుధాకర్,అయా మండల పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయాలను సాధించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ వద్ద ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం రాజీవ్‌గాంధీ అనేక సేవలు అందించారన్నారు. ఆయన నాయకత్వంలో ఆయన ప్రధాని ఉన్న సమయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ముఖ్యంగా పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాడారని చెప్పారు. 40 సంవత్సరాల అతి పిన్న వయసులోనే భారత దేశానికి ఆరవ ప్రధానిగా ఎన్నికై ఈ దేశానికి ఎనలేని సేవలు చేసిన మహోన్నతమైన వ్యక్తి గా గుర్తింపు పొందారని తెలిపారు. మన దేశాన్ని కంప్యూటర్ యుగం వైపు అడుగులు వేయించిన మొట్టమొదటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన సారథ్యంలో దేశంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. రాజీవ్ గాంధీ ఈయన వారి జీవితాన్ని మొత్తం ఈ దేశం కోసం అంకితం చేసి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల్లా శ్రీనివాస్ అర్జున్ వార్డు కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గని లడూరి రవి నాయక్ చల్లా నాగలక్ష్మి ఎంకన్న జావీద్ పొదిళ్ల వెంకన్న యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హజార్ కాంగ్రెస్ పార్టీ



పట్టణ ఉపాధ్యక్షుడు సికిందర్ భాష ఆరిఫ్ సలీం యాదయ్య గౌడ్ బల్లూరు శ్రీనివాస్ బెజ్జం సాయి, , మై బిల్లీ జగ్గారెడ్డి పందిరి కృష్ణ కోడి రెక్క ఇంద్ర కుమార్ బంటు లక్ష్మీనారాయణ శ్రీనివాస్ అబ్దుల్లా మస్తాన్ బంటు వీటి శంకర్ రెడ్డి ప్రవీణ్ ఉబ్బపెల్లి కాశయ్య బంటు శీను చక్రి మంగ నాయక్ అవుట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని మంగళవారం కొండమల్లపల్లి పట్టణంలోని స్థానిక ఎంపీపీ మన కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ఆనాడు రాజీవ్ గాంధీ పేద ప్రజల కోసం ఎంతో కృషి చేశారని ఆయన జ్ఞాపకాలను నేటికీ మరువలేనివని అన్నారు. నేటి యువత అంతా కూడా రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీలు రమావత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, ఉప సర్పంచ్లు గంధం సురేష్, ఆర్ మంగ్య నాయక్, ఏ కుల సురేష్, బొడ్డుపల్లి శంకర్, మాదుగుల యాదగిరి, వసుకుల కాశయ్య, కైసర్ ఖాన్, కొడిదాల వెంకటయ్య, వసు కల బక్కలయ్య, గుర్రం శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్‌గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్,కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొజ్జశంకర్, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, కన్నారావు, దుబ్బమధు, గురిజ వెంకన్న, పిల్లి రమేష్‌యాదవ్, నల్లగొండఅశోక్, గోగుల గణేష్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, నాగేశ్వరరావు, కంచర్ల ఆనంద్‌రెడ్డి, జహంగీర్, బైరు ప్రసాద్, జావిద్, వనపర్తి రామ్, సర్వర్, అజ్జు,సాయిరాం తది తరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక మార్కెట్‌యార్డులో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్‌సాగర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్కల దశరథ,గండూరి నర్సింహ, కల్లెట్లమారయ్య, ఇరిగిశంకర్, నల్లసత్యం, రావిరాల రాజేంద్రప్రసాద్, ఏలే సుధాకర్, సైదులు, శేఖర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, స్థానిక కౌన్సిలర్లు, పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలను వెంటనే పూడ్చాలి : కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో కాంట్రాక్టర్లు చేసిన పనుల పూడ్చని గుంతలుంటే వెంటనే పూడ్చాలని మున్సిపల్ కమిషనర్ ఎండ. యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో కాంట్రాక్టర్లు పని చేసిన మురికి కాల్వల గోతులు అలాగే ఉంటే ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టర్ల బాధ్యత వహించాల్సి ఉంటుందని వారికి తెలిపారు, వారితో అండర్ టేకింగ్ తీసుకున్నారు. అదే విధంగా వేసిన బోర్ బావులకు పైపులు బిగించకుండ ఉంటే వెంటనే బిగించాలని కోరారు. కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి పట్టణం గుండ వెళ్తున్నదని, రహదారి అధికారులు రోడ్డుకిరువైపుల మురికీ కాల్వలు నిర్మించి వాటికిరువైపుల ఉన్న గుంతలు పూడ్చలేదని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజలు మున్సిపాలిటీగా బాధ్యులుగా చేస్తారని అందుకు తాము పూడ్చే పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తమపూర్తి మద్దతు తెలుపుతున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. చిట్యాల మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో సీపీఐ(ఎం) భాగస్వామిగా ఉన్నందున ఇక్కడ కాంగ్రెస్ బలపరిచే తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. సన్న,దొడ్డు వడ్లు అనే తేడాలేకుండా అన్ని రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500లు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని కోరారు. ఎన్నికల హామీలను అమలుపర్చాలని, కౌలురైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగారెడ్డి,డి అశోక్‌రెడ్డి, రాంరెడ్డి, ఐతరాజు నర్సింహా, సీపీఐ(ఎం) మండల నాయకులు పామనుగుండ్ల అచ్చాలు, శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటేసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులతో కలిసి వాకర్స్ తో ముచ్చటించారు. విద్యావం తుడినైనా తనకు ఒక అవకాశం ఇవ్వాలని, ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్వీ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి షోయబ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, దినేష్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, కృష్ణ, కరీం, హబీబ్, తిరందాసు విష్ణు, గుడిసె దుర్గ ప్రసాద్, రామస్వామి, గౌస్, ఆకారపు సైదులు, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, ఫయాజ్, రాంబాబు, ఇమ్రాన్, శ్రవణ్ రెడ్డి, ఆసిమ్, తదితరులు పాల్గొన్నారు. కళాశాల మైదానంలో ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు యాదవ్, వెంకటరత్నం, ఇక్బాల్, కొండూరు శ్రీనివాస్, తదితరులతో ముచ్చటించారు. క్రీడాకారులతో కొద్దిసేపు షటిల్, క్రికెట్ ఆడినారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



- పీసీసీ కార్యదర్శి పున్నకైలాస్ నేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మిర్యాలగూడ ఇన్చార్జి పున్న కైలాస్ నేత అన్నారు. పట్టణంలోని రాజీవ్ భవన్‌లో మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కైలాష్ నేత మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు, మేధావులు, నిరుద్యోగులు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గని, జావిద్, లావూరి రవి నాయక్, మూవీస్ చల్లా నాగలక్ష్మివెంకన్న, పందిరి అనిత, కృష్ణ ,ఎంపీటీసీల జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు బెజ్జం సాయి, జగ్గారెడ్డి, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, బల్లురు శ్రీనివాస్, పాతూరు ప్రసాద్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్ సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య, సారెడ్డి శంకర్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మైబిల్లి, వార్డు ఇన్చార్జిలు ఉబ్బపెల్లి కాశయ్య, బంటు వీటి, గోదాల జానకి రామ్ రెడ్డి, అబ్దుల్లా, బూడిద సైదులు, విష్ణు, బెజ్జం నాగరాజు, హలీం ,చక్రి , శీను, మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

గోల్డ్ మెడలిస్టా.. గోల్డ్ స్నాచర్ కావాలా

- ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించండి
- పట్టభద్రుల సన్నాహక సమావేశంలో కేటీఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు వదిలేసి ప్రజాసేవ కోసం వచ్చిన గోల్డ్ మెడలిస్టు కావాలో.. బ్లాక్ మెయిలింగ్ చేసే గోల్డ్ స్నాచల్ కావాలో తేల్చుకోవాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టబద్రులను ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఎస్పీ గార్డెన్లో నియోజవర్గ స్థాయి పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి గాదరి కిషోర్, నోముల భగత్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాగర్ కర్నూల్ నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కంచర్ల కృష్ణారెడ్డి హాజరుకాగా ఆ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ అలీ, నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎంపీపీలు నూకల సరళ హనుమంతు రెడ్డి బాలాజీ నాయక్ జెడ్పిటిసి లలిత హాతిరాం నాయక్, నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి నారాయణరెడ్డి, మోసీన్ అలీ ఎండి యూసుఫ్, ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మెన్ పొన్నం అశోక్‌గౌడ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మెన్ పొన్నం అశోక్‌గౌడ్ కోరారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా అనేక సమస్యలపై పోరాటం చేస్తూ వస్తున్నారన్నారు. నిరుద్యోగుల సమస్యలపై అతనికి పూర్తి అవగాహన ఉందని తెలిపారు. గతంలో కూడా ఎమ్మెల్సీగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి పాలయ్యారన్నారు. తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తిని చట్టసభలకు పంపిస్తే నిరుద్యోగుల గొంతుక



అవుతారన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఆలోచించి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నాంపల్లి నర్సింహ, న్యాయవాదులు మేడ మోహన్‌రెడ్డి, లింగంపల్లి శ్రీను, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, టీపీసీసీ లీగల్ సెల్ వైస్‌చైర్మెన్ ఉమాశంకర్, కన్వీనర్లు రాంబాబు, పొన్నంరవీందర్, జిల్లా రమణారావు, ప్రసాద్, సత్యనారాయణ, భాగ్య పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: సీఐ

నవతెలంగాణ-కోదాడరూరల్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు.మంగళవారం పట్టణంలోని రహదారిపై ఆటో అడ్డా వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఆటోలలో సౌండ్ సిస్టం ఉంచకూడదని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నృసింహాఆలయంలో తిరుకల్యాణ మహోత్సవాలు

నవతెలంగాణ-మఠంపల్లి

లక్ష్మీనరసింహుని తిరుకల్యాణ మహోత్సవాల్లో మంగళవారం మట్టపల్లి శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. విశ్వక్షేణపూజ, పుణ్యావాహం, రక్షాబంధనం, అఖండ దీపారాధన,మృత్యంగ్రహణం, అంకురారోపణం, ధ్వజారోహణం, నవకుంభరోహణం, అగ్ని ప్రతిష్టాపనం మొదల గుపూజా కార్యక్ర మాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వాహణాధికారి సిరికొండనవీన్, దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని..

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట

అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని పలు గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ సన్నవడ్లతో పాటు దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను నట్టేటా ముంచుతుండని విమర్శించారు.మేనిఫెస్టోలో అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్నధాన్యానికే అంటూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.సన్న రకం ధాన్యం మార్కెట్కు రాదని అది ఎక్కువగా మిల్లులలోనే అమ్ముడు పోతుందని పేర్కొన్నారు.నేల స్వభావాన్ని బట్టి నల్లరేగడి నేలల్లో ఎక్కువ శాతం రైతులు దొడ్డు వడ్లను పండిస్తుంటారని.... దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమనడం సరికాదని ధ్వజమెత్తారు.కేసీఆర్ రైతులను బాగా చేసుకున్నాడని అదేవిధంగా కరెంట్ తో పాటు కాళేశ్వరం నీరిచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం కాళేశ్వరం నీరివ్వకపోగా కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శించారు. రైతుబంధు కూడా పంట చివర్లో ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు ఎండి పోవడంతో పాటు పండిన కొద్ది పంట అమ్ముకునేందుకు అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి కరెంటు కోతలు లేకుండా చూడాలని కాళేశ్వరం నీళ్లివ్వాలని కోరారు. అదేవిధంగా పంట మొదట్లోనే రైతుబంధు ఇచ్చి రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కారులు జోక్యం చేసుకోవడంతో రైతులు ధర్నా



అమ్మ ఆదర్శ పాఠశాలను చక్కగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-మోతె

అమ్మ ఆదర్శపాఠశాలలను చక్కగా తీర్చిదిద్దాలని మండలపరిషత్ అధికారి హరిసింగ్‌నాయక్ అన్నారు. మంగళ వారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో సంబంధిత ప్రధానోపాధ్యా యులకు ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పాఠశాలలో విద్యుత్, మరుగు దొడ్లు, నీటి వసతి విద్యార్థులకు కల్పించాలన్నారు.ఈ సమావేశంలో మండల విద్యాధికారి గోపాల్‌రావు, ఇరిగేషన్ ఏఈ లింగయ్య, ఏపీఎం వెంకయ్య పాల్గొన్నారు.



హుసన్‌ఖాన్‌కు ఘననివాళి

నవతెలంగాణ-మట్టంపల్లి

మండలంలోని రఘునాథపాలెంకు చెందిన మాజీమండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు పఠాన్‌హుసన్‌ఖాన్‌కు 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన తనజీవిత కాలంలో గ్రామాభివృద్ధికి, ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్ర మంలో పటాన్, హఫీజాన్,పందిరి ప్రతాప్‌రెడ్డి, సామలపుల్లారెడ్డి, షేక్‌కరీం,సయ్యద్‌చాలీసా, ఇరువు పిచ్చయ్య బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాల ఉగ్రనర్సింహాస్వామి వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ఎర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్రనర్సింహాస్వామి వార్షికోత్సవ వేడుకలను దేవాలయ కమిటీ అధ్యక్షులు నవజాల జగన్నాథం, గౌరవ అధ్యక్షులు భాషబోయిన భాస్కర్, బ్రహ్మం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.వార్షికోత్సవ వేడుకలు 21, 22,23వ తేదీలలో మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.మంగళవారం దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈనెల 22వ తేదీన నృసింహ జయంతి సందర్భంగా ఉదయం 11 గంటలకు నృసింహస్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.జబర్దస్త్ టీంతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

కోదాడ మున్సిపాలిటీలో రూ.20 లక్షలకు పైగా అవినీతి?

- బోర్లు వేసి.. పీకేసీ బిల్లులు పెట్టిన అధికారులు..
- అధికారులకు, కాంట్రాక్టర్లు భారీగా ముడుపులు
- కాంట్రాక్టర్ల మధ్య గొడవలతో వెలుగులోకొచ్చిన వైనం



నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీలో రూ.20 లక్షలకు పైగా అవినీతి జరిగింది? కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.మా మామూలు మాకు వస్తుంది కదా అని అధికారులు కాంట్రాక్టర్లు చెప్పినట్లుగా తలాడిస్తూ వారికి వత్తాసు పలుకుతున్నారు. దీంతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు అస్తవ్యస్తంగా నాసిరకంగా ఉంటున్నాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అటువంటి అవినీతి ఇప్పుడు కోదాడలో వెలుగు చూసింది. పట్టణంలోని ఓ వార్డులో ఇటీవల ప్రజల దాహార్తి తీర్చేందుకు నాలుగు బోర్లు వేశారు.బోర్లు వేసి కొన్ని రోజులకే వాటిని పీకేసి కనపడకుండా మాయం చేశారు.కానీ బోర్లు వేసినట్టుగా అవి నడుస్తున్నట్టుగా బిల్లులు పెట్టుకుని లక్షల రూపాయల నిధులను స్వాహా చేశారు. సుమారు రూ.20 లక్షలకు పైనే ఈ అవినీతి జరిగిందని గుసగుసలు వినపడుతున్నాయి.ఇదే విషయం కాంట్రాక్టర్ల మధ్య పడక ఓ కాంట్రాక్టర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమయ్యాడు. కానీ మున్సిపాలిటీ కౌన్సిలర్లు కలగజేసుకొని సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి విషయం బయటకు పొక్కకుండా సద్దుమణిచారు. ఇదే విషయమై ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పట్టభద్రుల సమస్యలపై గళమెత్తి గర్జించే,ఉన్నత విద్యావంతుడు,బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు.మంగళవారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ ఆరునెలల్లో ఏమి జరిగిందో ఆలోచించండి,అబద్ధాల కాంగ్రెస్ మోసాలపైన,విద్యార్థులు,ఉద్యోగులు,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపైన గళమెత్తి,కొట్లాడే సత్తా ఉన్న ఉన్నత విద్యావంతుడు రాకేష్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు.అమెరికాలో లక్షల ఉద్యోగాన్ని వదులుకొని మీలో ఒకడిగా మీ ముందుకొచ్చిన రాకేశ్‌రెడ్డికి సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు తెలపాలని పేర్కొన్నారు.అరచేతిలో వైకుంఠం చూపి,ప్రజల్ని గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి,ఇచ్చిన హామీలు,హక్కులు సాధించాలంటే గట్టి ప్రతిపక్షం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్,తునికి సాయిలు,గోపగాని శ్రీనివాస్,ఆంగోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దిద్దకుంట్ల నారాయణరెడ్డికి విప్లవజోహార్లు

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మండల మార్క్సిస్టు యోధుడు దిద్దకుంట్ల నారాయణరెడ్డి 11వ వర్ధంతిని నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని అరిబండి లక్ష్మీనారాయణభవనంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డీఎన్ ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, హుజూర్‌నగర్ తాలూకా సీనియర్ నాయకుడిగా, ఈ ప్రాంతంలో ప్రజా సంఘాలు ద్వారా ప్రజా ఉద్యమాలు నడిపించిన నాయకుడన్నారు. ఈ ప్రాంతంలో రైతుసంఘం నాయకుడిగా రైతు ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిన డీఎన్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా, రైతుసంఘం నాయకుడిగా,సీపీఐ(ఎం) నాయకునిగా హుజూర్‌నగర్ తాలూకాలో గొప్ప పేరున్న నాయకుడన్నారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసి, సీపీఐ(ఎం) నేరేడుచర్ల మండల కార్యదర్శిగా, డివిజన్ తాలూకా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమం అభివృద్ధిలో ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా కృష్ణపట్టె ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన గొప్ప నాయకుడు, తను కమ్యూనిస్టుగా ఉంటూ ఎంతో మంది కార్యకర్తలని తయారుచేసి, తను మరణించే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ అనారోగ్యంతో మరణించి నేటికి 11 ఏండ్లు పూర్తయ్యిందన్నారు.నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు,ఎడ్ల సైదులు, జొన్నలగడ్డవెంకన్న, గుర్రం యేసు, సట్టు శ్రీను, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి

తుంగతుర్తి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కేఎస్.రత్నం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కేఎస్.రత్నం కోరారు.మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు బంగారు తెలంగాణ పేరుతో అందిన కాడికి దోచుకున్న బీఆర్ఎస్, మోసపూరిత హామీలతో గద్దెనెక్కి లూటీ చేస్తున్న కాంగ్రెస్‌లకు తగిన గుణపాఠం చెప్పి విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసిన ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.పూటకో పార్టీ,పూటకో న్యూస్ చెబుతూ పైసల కోసం ,పదవుల కోసం బ్లాక్ మెయిల్ చేసి, నిరుద్యోగులను,తెలంగాణ ప్రజలను మోసం చేసిన తీన్మార్ మల్లన్నకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంకినేనిరవీందర్‌రావు, కడియంరామచంద్రయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పాల్గొన్నారు.

ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తొలకరిలో పశువుల అంటువ్యాధుల నివారణకు తేదీ.22.05.2024 నుండి 30.05.2024 వరకు జిల్లావ్యాప్తంగా ఉచిత టీకాల కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వేసవి నుండి పచ్చి గడ్డి కనిపించక ఆబగా ఎదురు చూసే పశువులకు తొలకరి వర్షాలకు పెరిగే గడ్డి పిలకలు కనిపించగానే పెదాలకు అందీఅందని గడ్డిని మట్టితో సహా పశువులు తినడంతో మట్టిలో ఉన్న బాక్టీరియా, వైరస్ పశువుల శరీరంలోనికి వెళ్ళి విషపదార్థాలను విడుదలచేయడంతో గేదెలలో ప్రాణాంతక గురకవ్యాధి, గిత్తలు , పెయ్యలలో జబ్బవాపు, గొర్రెలలో చిటుకురోగం ప్రబలుతాయని తెలిపారు. రైతులు ఏమాత్రం ఏమరు పాటుగా ఉన్నా చూస్తుండగానే పశువులు మరణించి కుటుంబాలకు తీరని ఆర్థికనష్టం కలిగిస్తాయని తెలిపారు.ముఖ్యంగా ఐదేండ్లలో ఎక్కడైనా ఈ వ్యాధులు సోకినట్టయితే ఆ ప్రాంతాల్లో ఈ వ్యాధులు త్వరగా సోకే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది అందరూ పశుపోషకుల్లో విస్తృత ప్రచారం కల్పించి తగుజాగ్రత్తలతో టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేసి జిల్లాలో పశువుల సంరక్షణకు కృషి చేయాలని సూచించారు.

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డీఎన్

నవతెలంగాణ-పాలకవీడు

బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి దిద్దకుంట్ల నారాయణరెడ్డి. అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని గుడిగుంటపాలెం గ్రామంలో ఆయన స్మారకస్థూపం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీఎన్ హుజూర్‌నగర్ డివిజన్ కమిటీ సభ్యునిగా, డివిజన్ రైతు సంఘం వ్యవసాయ కార్మికసంఘం నాయకునిగా, ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.ప్రధానంగా జాన్‌పహాడ్ ప్రాంతంలో భూపోరాటాలు నిర్వహించి బంచరాయి, పోరంబోకు భూములను ప్రభుత్వం ద్వారా పేదలకు పంచారన్నారు.ఈ ప్రాంతంలో శత్రుమూకల దౌర్జన్యాలు, దాడులను అమరజీవి గుండ్ర జోజిరెడ్డితో ఎదుర్కొని పార్టీని నిలబెట్టడంలో కృషి మరువలేనిదన్నారు.ప్రస్తుతం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ ఆయన ఆశయ సాధన కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన స్ఫూర్తితో పాలకుల విధానాలపై పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య,సీపీఐ(ఎం) మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, నన్నెపంగ రమేశ్, దిద్దకుంట్ల అమరారెడ్డి,కందుల సుధాకర్‌రెడ్డి, దిద్దకుంట్ల రామిరెడ్డి, వారి కుటుంబ సభ్యులు దిద్దకుంట్ల పిచ్చమ్మ, కూతుళ్లు, అల్లుళ్లు, అభిమానులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అధిష్టానం నియమించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్తా సైనికుల్లా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, మూల అశోక్‌రెడ్డి, ధరావత్ జుమ్మిలాల్, మీడియా ఇన్‌చార్జి కందుకూరు లక్ష్మయ్య, నాయకులు ఎలిసోజ్ నవీన్, యాదగిరి, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఆధునిక భారత నిర్మాత రాజీవ్‌గాంధీ

- **మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

ఆధునిక భారత నిర్మాత రాజీవ్‌గాంధీ అని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు.ప్రధానిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఐటీ రంగ వృద్ధికి రాజీవ్‌గాంధీ బాటలు వేశారని ఆయన కొనియాడారు.కంప్యూటర్,టెలికమ్యూనికేషన్ విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ సాధికారత, రాజకీయాల్లో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి విశిష్టమైన, చారిత్రక మరపురానిపనులు రాజీవ్ గాంధీ చేశారని పేర్కొన్నారు. అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా, తన దృక్పథంతో, దృఢ సంకల్పంతో దేశాభివృద్ధికి కొత్త ఊపు, దిశానిర్దేశం శక్తిని అందించారని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు గల వారి ఓటు హక్కు, పంచాయతీలు, నగరపాలకుల రాజ్యాంగ సాధికారత, వారికి ఎన్నికలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. టెలికాం యుగంలోకి ప్రవేశించడం సామాజిక ఆందోళనలు సవాళ్లను పరిష్కరించడానికి సైన్స్‌టెక్నాలజీని ఉపయోగించడం భారతదేశం అణు కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం లాంటివి రాజీవ్‌గాంధీ హయాంలోనే జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు వీరన్ననాయక్,అబ్దుల్ రహీమ్, గోదాల రంగారెడ్డి, గడ్డంవెంకన్న, బైరు దుర్గయ్య,గాజుల రాంబయమ్మ,పద్మ,రాంబాబు, చెంచాల శ్రీనివాస్, మాణిక్యం,రెబల్‌శ్రీను కోడి శివ,అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో...

కోదాడరూరల్: సాంకేతిక విప్లవానికి నాంది పలికిన నాయకుడు రాజీవ్ గాంధీనే అని వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలిత కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం కృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతగానిఅంజయ్యగౌడ్, బీసీ సెల్ మండలఅధ్యక్షులు చింతకుంట్లసూర్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

అదేవిధంగా మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటిరామారావు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడన్నారు.శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు. పాండు రంగారావు, మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షులు పార సీతయ్య మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, షేక్‌బాగ్దాద్, కంపాటిశీను, పిడతల శ్రీను, సైదిబాబు, ప్రవీణ్,ముస్తఫా, యాకుబ్, జానీ, అలీబాయ్, మునీర్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామలశివారెడ్డి, గెల్లిరవి, మన్సూర్‌అలీ, జక్కుల మల్లయ్య కోలపుడి యోహాన్, షేక్‌సైదా, వల్లపుదాసు కృష్ణ, లచ్చుమల్లనాగేశ్వరరావు, ఇట్టిమల్ల బెంజిమెన్, ముషం సత్యనారాయణ, చప్పిడి సావిత్రి, తేజావత్ రాజా,కారింగుల వెంకటేశ్వర్లు,ఎడ్ల విజయ్ ,జక్కుల శంబయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్‌గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయ రాములు,కౌన్సిలర్లు కన్నెబోయిన రేణుక,గిలకత్తుల ప్రియలత,పత్తేపురం సరిత,కుదురుపాక శ్రీలత,జితేందర్,మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్,మండల నాయకులు సుంకర జనార్ధన్,కందుకూరి లక్ష్మయ్య,వంగాల దానయ్య,చాగంటి రాములు,నవీన్ చారి, బానోతు కిష్టునాయక్,సుదర్శన్,దాచెపల్లి వెంకన్న, గణేష్,పరమేష్,సాయి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆ పార్టీ మండల అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండలం పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మచ్చ శ్రీనివాస్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య, షేక్ బాషా, సింగల్ నుండి డైరెక్టర్ శంకరాచారి, పట్టణ నాయకులు, మాజీ సర్పంచులు చింతమల్ల సైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మాజీ నీటి సంఘండైరెక్టర్ పాండునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల కోటేశ్వరరావు, కొణతం రాంరెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్‌రావు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దొంగరి సైదులు, నాయకులు బిట్టు వీరయ్య, భాస్కర్, పిన్నని జనార్ధన్, పెద్దపోలు వెంకటేశ్వర్లు, దొంగరి వెంకన్న, సోమేశ్వర రావు, శ్రీను, చింతమల్ల నవీన్, శ్యామ్, మధు, ఉపేందర్, శ్యాంసన్, కృష్ణయ్య, కనకయ్య,సైదులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, మరాఠి రామస్వామి, రాచకొండ అయోధ్య, బంటు క్రాంతి, జటంగి గణేష్, ఇరుగు కిరణ్, గుణగంటి వెంకన్న, బంటు బద్రి, యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లుట్లమహేష్, మట్టి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ మోటార్ యాక్సిడెంట్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ (రెండవ అదనపు జిల్లా జడ్జి) వారి కోర్టు, ఖమ్మం.
ఎం.ఏ.టి.ఒ.పి. నెం. 11/2024

బిట్వీన్ :
1) కొత్తపల్లి నాగేశ్వరరావు
... క్లయిమ్ పిటీషనర్
మరియు
1) యరగర్ల రాంబాబు మరియు ఇతరులు
..... రెస్పాండెంట్స్

నోటీసు

టు,
ఆర్3) సాయిరాం క్యారియర్స్, ప్రొప్రైటర్, వృత్తి : ఓనర్ ఆఫ్ ది టిప్పర్ లారీ బేరింగ్ నెం. TS 28 TA 6169, ఇ.నెం.1-3, బ్యాంక్ రోడ్, టీటీగూడెం, సూర్యాపేట టౌన్ & జిల్లా.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్, రెస్పాండెంట్స్ నెం.3 అయిన మీపై, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి సందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు **ది. 10-06-2024న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ది. 10-06-2024న ఉ.గం. 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
మల్లెంపాటి అప్పారావు,
న్యాయవాది,ఖమ్మం.
సెల్ : 9848676547

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | మే 22, 2024 | www.navatelangana.com

సంస్థాన్‌లో దొంగతనం

- 4 తులాల బంగారం, 55 తులాల వెండి అపహరణ



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

శనివారం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో ఎల్లంకి సత్తమ్మ ఇంట్లో దొంగలు బీరువా పగలగొట్టి రూ.25 వేల నగదు ఎత్తుకెళ్లిన ఘటన మరువకముందే ఆదివారం మండల కేంద్రంలోని చిలువేరు వెంకులు ఇంట్లో దొంగలు 4 తులాల బంగారం, 55 తులాల వెండి ఆభరణాలు అపహరించుక పోయారు. వెంకులు ఫిర్యాదు మేరకు సోమవారం ఎస్సై జగన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి వివరాలు సేకరించారు. దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని ముల్కలపల్లి గ్రామ యువకులకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్. మంగళవారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రికెట్ ఆడడం వల్ల మానసిక ప్రశాంతత, శారీరక ఎదుగుదలకు, దేహదారుఢ్యానికి, ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, జిట్ట రాజు, రమేష్, ప్రవీణ్, రాజు, మహేష్, రఘు, వీరన్న, వినోద్, దుర్గ, కిరణ్, సాయికుమార్, అజయ్, తరుణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అరకొర వైద్యం

- ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రజలకు అరకొర వైద్యమే అందుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా బృందం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి అనేకమంది వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి వస్తుంటారని, కానీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఏదైనా అత్యవసర చికిత్స అవసరం అయితే హైదరాబాదు పంపించవలసిన పరిస్థితి ఉందని వారు అన్నారు. వైద్యుల కొరత వల్ల రోగులకు నాణ్యమైన వైద్యం అందడంలేదన్నారు. 20 మంది డాక్టర్ పోస్టులు, ఇద్దరి లాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి మెడికల్ కళాశాలకు అనుబంధమైన ఇప్పటివరకు ఆసుపత్రి విస్తరణ పనులు జరగడంలేదని ఆలస్యం అవుతుందని వారన్నారు. నిత్యం ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు నమ్మకం కల్పించడంలో వైఫల్యం జరుగుతుందన్నారు. సాధారణ కాన్పులు అయ్యేటట్లు చేయాలని కోరారు. గత మూడు రోజులుగా థైరాయిడ్ టెస్టులు ఆగిపోయాయన్నారు. టెక్నీషియన్లు లేక రోగ నిర్ధారణ పరీక్షలు ఆలస్యం అవుతున్నాయన్నారు. రోగులకు ఇచ్చే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారు అన్నారు. ఆసుపత్రిని అభివృద్ధి చేయడం కోసం ఏర్పాటుచేసిన కమిటీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలని వారు సూచించారు. ప్రస్తుతం ఉన్న మాతా శిశు కేంద్రాన్ని విడిగా నిర్మించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, చింతల శివ, ఓవల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయిస్తా



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాళీలను ఉద్యమించి అయినా భర్తీ చేయిస్తానని తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి పార్టీ నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పూస శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వంలో అనేక శాఖలలో మూడు లక్షల పైన ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో గత మరియు ఈ ప్రభుత్వంలు విఫలమయ్యాన్నారు. నిరుద్యోగులు పట్టబధ్రులు ఏకతాటిపై కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి క్రమ సంఖ్య 10పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభధ్రులకు విజ్ఞప్తి చేశారు.

రిటైర్డ్ హెచ్ఎంకు నివాళులు



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతంలో ఉపాధ్యాయుడిగా పనిచేసి, అనంతరం బదిలీపై వెళ్లి ప్రధానోపాధ్యాయుడిగా రిటైర్మెంట్ అయినా గార్లపాటి రవీందర్ హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందడంతో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాటి విద్యార్థులు రవీందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జమీరుద్దీన్, మహమ్మద్ నాసర్, అయ్యాడపు నర్సిరెడ్డి, కొత్తపెల్లి అబ్రహం కుమార్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ మహబూబ్ అలీ, మహేశ్వరం అశోక్, కిరణ్, గురుకుశివ, బట్టే సంతోష్ కుమార్, మొహమ్మద్ జానీ, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండలంలోని బహుద్దూర్ పేటలో మాజీ సర్పంచ్, జంపాల దశరథ భార్య జంపాల సుజత మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా.. మృతురాలి కుటుంభానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, ఆలేరు రూరల్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట స్థానిక కౌన్సిలర్‌లు రాయపురం నర్సింహామ్మాలు, బేతి రాములు, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి, ఆడెపు బాలస్వామి, సిరిగిరి విద్యాసాగర్, కుండె సంపత్, దయ్యాల సంపత్, యువజన విభాగం మండల అధ్యక్షులు అయిలి క్రిష్ణ గౌడ్, విధ్యార్థి విభాగం మండల అధ్యక్షుల మామిడాల భానుచందర్, ఆలేరు పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు తదితరలు పాల్గొన్నారు.



రెండవ రోజుకు చేరిన జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహ్మా స్వామి జయంతి ఉత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఉదయం ఆలయంలో నిత్య హవనాలు మూల మంత్ర జపాలు నిర్వహించారు. అనంతరం కాలయమర్దిని శ్రీ క్రిష్ణ అలంకారంలో తిరు విదుల్లో ఉరేగించారు. సాయంత్రం శ్రీరాముని ఆలంకారంలో హనుమంత వాహనం ఉరేగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు అర్చకులు పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డి గెలుపునకు కృషిచేయాలి

నవతెలంగాణ-రాజాపేట

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన జరిగిన సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఇంచార్జ్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, పబ్బోజు శ్రీధర్, బూరుగు శేఖర్ రెడ్డి, సాధన బోయిన శంకర్, బండి సిద్దులు, మెండు భగవాన్ రెడ్డి, రాజ్యం నగేష్, చల్మల లక్ష్మణ్, రంగ నరేష్, నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దేవి రామచంద్రం ఇటీవల మరణించగా మంగళవారం ఆ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున రూ.6 వేల విలువైన సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కర్ణాకర్ ,ప్రసాద్ గణేష్ ,నాగరాజు, కమలాకర్ ,నగేష్ భాస్కర్ ,దేవి నర్సింహులు, బాలు జెల్ల బాలానర్సయ్య ,గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు. సేవల పట్ల గ్రామస్తులు జెల్ల పరమేష్ యువసేనను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఆలేరు మండల విద్యుత్ అధికారి వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఏడున్నర గంటల నుండి, తొమ్మిదిన్నర గంటల వరకు 132/33 కెవి కొలనుపాక సబ్స్టేషన్లో మెయింటెనెన్స్. పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఆలేరు పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

నీడసంస్థ ఆధ్వర్యంలో మొబైల్ శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో నీడ సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ శిక్షణా కేంద్రాన్ని మంగళవారం ట్రస్టీ మెంబెర్స్ కొండల్‌రావు,కోఆర్డినేటర్ వెంకట్, జాషువా ప్రారంభించారు. అనంతరం కొండల్‌రావు మాట్లాడుతూ...యువతకు శిక్షణ తర్వాత స్వయం ఉపాధి కోసం మొబైల్ శిక్షణ కేంద్రం సహాయం చేస్తుందని, భవిష్యత్తులో మేడిపల్లి గ్రామంలో నీడా సంస్థ ద్వారా మరిన్ని వృత్తి నైపుణ్య శిక్షణలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యకమంలో దశరథ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్వి బిక్షపతి గౌడ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు కోళ్లఫాం షెడ్లు నేలమట్టం

నవతెలంగాణ-త్రిపురారం

మండలం లో ఒక్క సారిగా ఈదురు గాలులు వీయడం తో రెండు కోళ్ళ ఫారాలషెడ్డులు కూలి పోయిన ఘటన దుగ్గెపల్లి పంచాయితీ పరిధిలోని దుర్గా నగర్ లో మంగళవారం జరిగింది. కోళ్ళ ఫారాల యజమాని వీరమళ్ళ జ్యోతి దంపతులు తెలిపిన వివరాల ప్రకారం తనకు ఉన్న ఎకరం పది గుంటల విస్తీరణంలో ఆరువందల ఫీట్లలో గత 5 సంవత్సరాల క్రితం రెండు కోళ్ళఫారాల షెడ్డులను ఏర్పాటు చేసుకుని కోళ్ళను పెం చి విక్రయిస్తు ఉండేవారు మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలుకు రెండు షెడ్డులు నేలమట్టం అయ్యాయి. ఆ సమయానికి అందులో కోళ్ళు లేకపోవడం తో షెడ్డులో ఉన్న సామాగ్రి అంతా నష్టపోయామని వాపోయారు. ఈ రెండు షెడులు నేలమటం కావడంతో దాదాపు 50 లక్షల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు విలపించారు.

సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే
- 24 నుండి నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోఆర్డినేషన్ కమిటీ అధికారులతో సమావేశమై పరీక్షల ఏర్పాట్లను సమీక్షిస్తూ.. జిల్లాలో ఈ నెల 24 నుండి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, ఇంటర్ ప్రథమ సంవత్సరం 3,682 మంది, ఇంటర్ రెండవ సంవత్సరం 2,297 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో తీసుకువచ్చి, పరీక్ష అనంతరం వారిని తిరిగి తీసుకువెళ్లేలా బస్సులను ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ పరీక్ష జవాబు పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం తరలించాలని సూచించారు. ఇంటర్ పరీక్షల కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్, ఎసిపి రవి కిరణ్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, పరీక్ష కోఆర్డినేటరు ఆరుంధతి, పోస్ట్మాస్టర్ పి.బాలనరేష్, వైద్య శాఖ నుండి డాక్టర్ వంశీకృష్ణ, విద్యా శాఖ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ ఎడిఇ సత్యప్రకాశ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కే పార్థ సింహ రెడ్డి, ఆర్టిసి డిప్యూటీ సూపరింటెండెంట్ యాదగిరిలు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ కాంగ్రెస్ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా, ఎదిరించే శక్తిగా నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితం గడిపారనిన్నారు. ప్రజా సమస్యలపై, విద్యారంగ సమస్యల పైన అవగాహన ఉన్నవాడని అన్నారు. పట్టభద్రులంతా ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలని అన్నారు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, కాల్య నాగరాజు, డాకూరి ప్రకాశ్, సోమ రవీందర్ రెడ్డి కొల్లూరి రాజు, సాల్వేరు ఉపేందర్,రమేష్ యాదవ్, నాయకులు నాకోటి రాము, కూర శివ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



చౌటుప్పల్‌లో..

నవతెలంగాణ-

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు చౌరస్తా వద్ద కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేశ్‌గౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, తిరుపతి రవీందర్, బొడిగె బాలకృష్ణ, సందగల్ల సతీశ్, చెరుకు లింగస్వామి, బొబ్బిళ్ల మురళి, బొంగు జంగయ్య, ఉడుగు రమేశ్‌గౌడ్, వర్కాల రవి, ఆవుల యేసు, గోశిక వినయ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలు ఆస్పత్రులలో పండ్ల పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిధిగా బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్



తుర్కపల్లిలో..

గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ ధనావత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నర్సింహులు, సీనియర్ నాయకులు జిల్లా రేషన్ షాప్ డీలర్ అధ్యక్షులు ఏలుగల రాజయ్యా, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, తుర్కపల్లి ఎంపీటీసీ వనజ హనుమత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏడ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్, డోనికేనా వెంకటేష్..జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, జిల్లా ఓబీసీ కార్యదర్శి, పవన్ రాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు, బీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్, మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ మైపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు,వంగ నారాయణ రెడ్డి, హనుమంత్ నాయక్, రాగుల శ్రీను, సీనియర్ నాయకులు, సురేందర్ నాయక్, బండారి యాదగిరి, బోయిన మైపాల్, జిల్లా యూత్ కార్యదర్శి పశువుల సత్యనారాయణ, ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ నాయక్, విటల్ నాయక్, పాముల రాజు, జగదీష్, సముద్రాల వెంకటేష్, యువకులు, జీవన్ కిరణ్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోటకొండూర్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



మోటకొండూరులో..

వంగపల్లి మహేందర్, టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథ రాజు మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్‌లు నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హాస్పటల్)లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు భూమండ్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వంగల మల్లేష్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం ,మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్ , మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు శేఖర్ ,మాజీ నీటి సంఘం చైర్మెన్ కొల్లూరి యాదగిరి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి నాగరాజు వడ్డేబోయిన పాండు, గాజుల వెంకటేష్ భూమాండ్ల మహేష్, సీనియర్ నాయకులు ఆటో యునియన్ నాయకులు జీవీలికపల్లి రాములు, రేగు నర్సింహా, యూత్ కాంగ్రెస్ నాయకులు భూమండ్ల బంగారి బల్దా మధు,జంగవెల్లి రాజశేఖర్,గవ్వల సిద్దులు ఆలేటి ఉమేష్, కొరటికంటి మహేష్,పసల విజేయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానిగా ఉన్న సమయంలో 71-72 పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేశారన్నారు. ముఖ్యంగా ఐటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రియల్ సాధించడంలో ముందు న్నారన్నారు. యువత అయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మహేందర్‌గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు



రాజాపేటలో..

మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ నాయకులు, నమిల కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఐరేణినవీన్ కుమార్, గౌర బక్కయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ రామ్ రెడ్డి, నర్సెట్టి కనకయ్య, సిద్దులు, మేడిశెట్టి సురేష్,, రంగల్ల శీను, బొద్దుల స్వామి, కమలాకర్ రెడ్డి, హరీష్, పి. భద్రయ్య, మండల్ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి గ్రామ మహిళా అధ్యక్షురాలు ఆకిరెడ్డి ఉమా, సోమరం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రామన్నపేట: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సిరిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, పట్టణంలోని సుభాగ్ సెంటర్‌లో పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్‌లు మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంజి జగదీశ్, తాజా మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మినర్సు, మాజీ వార్డ్ సభ్యులు పున్న వెంకటేష్,



రామన్నపేటలో..

మహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేశ్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, మోటే రమేష్, గురుకుశివ, గొలుసుల ప్రసాద్, మహమ్మద్ బషీర్ దౌలా, కొమ్ము శేఖర్, కొత్తపెల్లి అబ్రహం కుమార్, మహేశ్వర అశోక్, బట్టే సంతోష్ కుమార్, పల్లపు రవి, పగుడాల శివగణేష్, దాసిరెడ్డి వెంకటరమణ రెడ్డి, పద్మశాలి సంగం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, అప్పం గొయల్, కునూరు రాజయ్య, రాపోలు రమేష్, పున్న అమరేందర్, దోర్నాల శ్రీరాములు, కంకల లింగస్వామి, ఏళ్ల మల్లారెడ్డి, చిదంబరం, దోర్నాల యాదగిరి, వడ్డేపల్లి శ్రీను, అప్పం బిక్షపతి, మాణీకుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవీన్‌మిట్టల్ నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మహాత్మా గాంధీ యూనివర్సిటీ నూతన వైస్ చాన్సలర్‌గా నవీన్‌మిట్టల్ ఐఏఎస్ నియామకం పట్ల తెలంగాణ గవర్నమెంట్ కాలేజీ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సుంకరి రాజారామ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ మునీర్, సెక్రెటరీ డాక్టర్ రామరాజు, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కోఆర్డినేటర్ యాదగిరిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

ఎంజీయూ ఇన్‌చార్జి వీసీగా సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్‌మిట్టల్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీగా సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్‌మిట్టల్ నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.విశ్వవిద్యాలయాల్లో ఉపకులపత్తుల పదవీకాలం ఈనెల 21 తో ముగిసిన దరిమిలా ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇన్‌చార్జి వీసీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి బాధ్యతలను అధికారికి అప్పగించనున్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డికి రేపు 11 గంటలకు వీడ్కోలు పలుకుతూ సన్మానించనున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి తెలిపారు.

ప్రయివేట్ టీచర్లపై అడ్మిషన్ల కత్తి

- పిల్లలను చేర్పిస్తేనే కొనసాగింపు.. లేదంటే జీతం పెంచమంటూ నిబంధనలు
- ఇంటింటికీ తిరుగుతున్న బోధన, బోధనేతర సిబ్బంది
- ప్రయివేట్ కార్పొరేట్ యాజమాన్యాల తీరుతో మానసికక్షోభ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మెడపై అడ్మిషన్స్ అనే కత్తి వేలాడుతుంది. 2024-25విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్లు భారీగా చేయాలంటూ యాజమాన్యాలు తీవ్రస్థాయిలో ఒత్తిడి చేస్తున్నాయి.నల్లగొండ ఉమ్మడి జిల్లాలో దాదాపు 1500 ప్రయివేట్‌పాఠశాలలు ఉన్నాయి. అడ్మిషన్ల సంఖ్యను బట్టి వచ్చే విద్యాసంవత్సరంలో జీతాల చెల్లింపు, ఇంక్రిమెంట్లు, ఉద్యోగ భద్రత ఉంటాయని టీచర్లకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. ప్రయివేట్ ఉపాధ్యాయులకు టార్గెట్ పెట్టి మానసికశోభకు గురి చేస్తున్నారని టీచర్లు వాపోతున్నారు.నల్లగొండ, చండూరు, మిర్యాలగూడ, సూర్యాపేట, భువనగిరి, కోదాడ, దేవరకొండ ముఖ్యమైన పట్టణాలలో ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్‌లో కళాశాలలో అనేకమంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తుండగా దాదాపు అందరిదీ అదే పరిస్థితి.

ఎండను సైతం లెక్కచేయకుండా



ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు నాన్‌టీచింగ్ స్టాఫ్ ఐదు నుండి పది అడ్మిషన్లు చేయాలిఅదే కార్పొరేట్ స్కూల్ పనిచేసేవారు 30 నుండి 40 వరకు చేయాల్సిందే. దీంతో ఎండను సైతం లెక్క చేయకుండా టీచర్లు ఇంటింటికీ వెళుతూ మీ పిల్లలను మా స్కూల్లో చేర్పించండంటూ తల్లిదండ్రులను బతిమిలాడు తున్నారు. గత వారంలో నల్లగొండ జిల్లాలోని నకిరేకల్‌లో విద్యార్థుల క్యాంపెయిన్ కోసం వెళ్ళిన ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు మృతి చెందిన విషయం విధితమే. ఇప్పుడే అడ్మిషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ కూడా ఇస్తామని అడ్మిషన్ ఫామ్‌లో సంతకం చేసే వరకు పేరెంట్స్‌ను వదలడం లేదు. మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండి నాణ్యమైన బోధన అందిస్తాం ఫలితాలు చూడండంటూ కరపత్రాలు చూపుతున్నారు. అంతటితో ఆగకుండా తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు తీసుకొని వారికి రోజుకు నాలుగు ఐదుసార్లు ఫోన్ చేస్తున్నారు. సెలవురోజుల్లో వెళ్లాల్సిందే రోజూ 10 నుండి 12:00 పని చేయాలని సెలవు రోజులైనా ఆదివారాలు, జాతీయ సెలవులు కూడా స్కూలుకు వెళ్లాల్సిందే అంటూ రాకుంటే జీతం కట్ చేస్తామంటూ సిబ్బందిని బెదిరిస్తున్నట్లు సమాచారం. కార్పొరేట్ సిబ్బందికి ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రయివేట్ కార్పొరేట్ సంస్థలలో విద్యాసంస్థలు అడ్మిషన్ పేరుతో టీచర్లులను మానసికంగా వేధిస్తున్నారు.చాలా విద్యాసంస్థలలో జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదు. కరోనా కారణంగా రెండేండ్లుగా పాఠశాలలు, కళాశాలలు మూతపడడంతో చాలామంది వివిధపనులు చేసుకుంటున్నారు. ఉన్న టీచర్లు ఆధ్యాపకులకు అడ్మిషన్లు తప్పనిసరి కావడంతో ఇబ్బందులు పడడం తప్పడం లేదు. కుటుంబపోషణ కష్టంగా ఉన్న ఉపాధ్యాయులు మేనేజ్మెంట్ పెట్టిన ఆంక్షలకు తలొగ్గి నిత్యం ఒత్తిడికి గురవుతున్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం సెలవుదినాలను కూడా ఇవ్వడం లేదు.అధికారులకు తెలిసిన ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నారు.

ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునేందుకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (వీఎఫ్‌సీ)లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఇచ్చే శిక్షణకు వచ్చే ఉద్యోగులు, సిబ్బంది ఏదేని ఒక గుర్తింపు కార్డు చూపి పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం తేదీ. 22-5-2024 నుండి 24-5-2024 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.



'బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలి'

నవతెలంగాణ-అడ్డగూడూర్

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్‌లు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పట్టభద్రులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని పెద్దల సభకు పంపించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, పాశం విష్ణువర్ధన్ , వెంపల నర్సిరెడ్డి, గూడెపు పరమేష్, దాసరి బాలరాజు, గజ్జల రవి, బి అరవిందు, బి మల్లయ్య , బి అయోధ్య, చిత్తలూరి నరేష్ , పొన్నాల నవీన్, బి రాజు, బి .అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్: బీఆర్ఎస్ వరంగల్,నల్లగొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్ కోరారు మంగళవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని నమూనా బ్యాలెట్‌ను చూపిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆ మండల పార్టీ నాయకులు గాడుదుల లింగరాజు,బత్తుల విద్యాసాగర్,మహేశ్వరం మల్లికార్జున్, ఇరుగుసందీప్, మొగుళ్ళ వెంకన్న, ధర్మారపు మధు, ఇరుగు అంజయ్య చిర్ర మహేష్, కోడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతిని హామీని నెరవేరుస్తామని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ అన్ని సంక్షేమపథకాలు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్‌తో పాటు నోటిఫికేషన్ పై సంపూర్ణ స్పష్టత ఇస్తామని వెల్లడించారు. జీవో నెంబర్ 46, 317, ఇతర ఉద్యోగుల సమస్యలపై తమ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తుందన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా కృషి చేయాలని కోరారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై తీన్మార్‌మల్లన్నను ఓడించేందుకు కుట్ర పూరిత వ్యాఖ్యలు చేస్తున్నాయని, ప్రజలంతా దీనిని గమనించాలని కోరారు.పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై తీన్మార్ మల్లన్న పోరాటం చేసి తీవ్రంగా ఎండగట్టాడన్నారు.ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న చట్టసభలలో ఉంటే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పదేండ్లుగా నిరుద్యోగులను అన్ని విధాలుగా మోసం చేశాయని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిరుద్యోగులంతా ఉన్నారని అన్నారు. తెలంగాణప్రజలంతా పోరాటం సాగించి ప్రత్యేక తెలంగాణరాష్ట్రం సాధించుకుంటే కేసీఆర్ పాలనలో అన్ని వ్యవస్థలు విధ్వంసమయ్యాయని విమర్శించారు.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీ గుంజ రేణుక, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కేతేపల్లి

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మండలపరిధిలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.ప్రస్తుతం వానాకాలం సమీపిస్తున్నందున అందరు డీలర్స్ కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు కావలసిన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరకే అమ్మాలని ఆదేశించారు. డీలర్స్ నకిలీ విత్తనాలు అమ్మారాదని ఒకవేళ ఎవరైనా అలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు సరైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పారు. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు.బీజీ-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు జీఈఏసీ (జిఈఏసి) అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరమన్నారు.





తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-తుర్కపల్లి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటువేసి గెలిపించాలని కాంగ్రెస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంశెట్టి నరసింహులు, డిసిసి ఉపాధ్యక్షులు ఎలుగల రాజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దానవాత్ శంకర్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ ఐలయ్య, బీసీ సెల్ కార్యదర్శి నరసింహులు, బీసీ సెల్ కార్యదర్శి పవన్, జిల్లా రైతు సమన్వయ ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు గుండబోయిన బాలు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు పట్టు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోనాల రఘు , టౌన్ అధ్యక్షులు బొరెడ్డి రెడ్డి మహిపాల్ రెడ్డి, దానవత్ మోహన్ బాబు ఎంపీటీసీ, వనజ హనుమంత రెడ్డి ఎంపీటీసీ, ఉప సర్పంచ్ వెంకటేష్, సోమల్ల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, హనుమంతు, సుధాకర్ ,నారాయణరెడ్డి, దానవత్ సురేందర్, నర్సింలు, యాదగిరి, మైపాల్, బాలకృష్ణ, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గిరిజన బాల/బాలికలకు బెస్ట్ ఆవేలబుల్ పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు ఇన్‌చార్జి అధికారి కృష్ణన్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు బెస్ట్ ఆవేలబుల్ స్కూల్‌లో ప్రవేశించుటకు గాను 10 సీట్లు ప్రభుత్వము నుండి కేటాయించబడినది. అందులో 3వ తరగతిలో 5 సీట్లు, 5వ తరగతిలో 3 సీట్లు మరియు 8వ తరగతిలో 2 సీట్లు కేటాయించడం జరిగింది. దరఖాస్తు ఫారములు ఉచితముగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, జిల్లా కలెక్టర్ కార్యాలయము రాయిగిరిలో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను చివరి తేదీ: 06.06.2024 సా: 5.00 గంటలలోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందగలరు. దరఖాస్తుతో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు కుల, ఆదాయ ధృవీకరణ పత్రము వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000 పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000 లకు మించి వుండరాదు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్ మరియు 2 లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, గజిటెడ్ అధికారి సంతకముతో జత పరుచవలయును. ఆసక్తి గల గిరిజన విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని కోరారు.

బీఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని బి.ఎడ్ సెమిస్టర్ 1, డిగ్రీ సంవత్సరం వారి బ్యాక్లాగ్ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి తమ చాంబర్‌లో పరీక్షల నియంత్రణ అధికారి డా జి.ఉపేందర్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి లక్ష్మీప్రభలతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఈడీలో మొత్తం 2620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1828 మంది పాస్ అయినట్లు, 789 మంది ప్రమోట్ అయ్యారన్నారు.సంవత్సరం వారి డిగ్రీ బ్యాక్‌లాగ్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 443 మందికి గాను 198, రెండవ సంవత్సరం 549 మందికి గాను 251, మూడవ సంవత్సరం 1051 మందికి గాను 556 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్షలను అత్యంత పారదర్శకంగాను సత్వరం నిర్వహించడంతో పాటు ఫలితాలను సైతం త్వరితగతన విడుదల చేయడంలో విశ్వవిద్యాలయం ముందుంటుందని అందుకు అధికారుల కార్యదక్షతను ప్రశంసించారు.



సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలి

కేతపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై నిర్వహించే సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలని కేతేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు చెప్పారు. కేతేపల్లి మండలంలో 13వ విడత సామాజికతనిఖీలో భాగంగా మంగళవారం కోఆర్డినేషన్ మీటింగు నిర్వహించారు.ఈ సందర్భంగా బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆడిట్ టీము వారు మంగళవారం గ్రామ పంచాయతీలకు వెళ్లి గ్రామపంచాయతీ వారీగా మూడు రోజుల వరకు ఉపాధి హామీ కూలీలు పనిచేసిన పనులను తనిఖీ చేస్తామన్నారు.ఈ సమావేశంలో మండల పంచాయతీ ఆఫీసర్ నాగలక్ష్మి, ఈజీఎస్ ఏపీవో సురేందర్, ఆడిట్ టీం లీడర్ ఎస్ఆర్పి కాశయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



లింగనిర్ధారణ పరీక్షలు,అబార్షన్లు చట్టరీత్యానేరం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పుట్టబోయేది ఆడబిడ్డా,మగబిడ్డా అని పరీక్షలు చేసి తెలుసుకున్నా, ఆడపిల్ల అని తెలుసుకొని అబార్షన్లు చేసినా చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట్రావు హెచ్చరించారు.మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో గర్భధారణ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై సమీక్షించినారు.చట్టంపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాలో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులే కాకుండా డివిజన్ల ఆర్డీఓలు కూడా వారి పరిధిలో నిర్వహిస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్‌సెంటర్లను విరివిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సమాఖ్య మండల సమాఖ్య సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జిల్లా విద్యాధికారుల సహకారంతో పాఠశాలలు కళాశాలలు డిగ్రీ కళాశాలలు వైద్య కళాశాలలో, కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యతపై ప్రచార సామగ్రి, కళాజాతాతో ప్రచారం చేయాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు పాల్గొని ఈ చట్టాన్ని అమలు చేయాలన్నారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ ఆడపిల్లలకు, స్త్రీలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలపై, చట్టాలపై ప్రచారం చేయాలన్నారు.ఎవరైనా చట్టవిరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు చేసినా,అబార్షన్లు చేసినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.పోలీసు సహకారంతో గ్రామాలలో ఆర్ఎంపీలకు అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం జిల్లాలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, తీసుకున్న చర్యలపై వివరించారు. జిల్లాలో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది బాలికలు మాత్రమే ఉన్నారని, ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తుందన్నారు.ఆడపిల్లలను కనాలని, ఎదగనివ్వాలని, చదివించాలని కోరారు.ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్‌పర్సన్ ఇరుగు కోటేశ్వరి మాట్లాడుతూ ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, మా సంస్థ తరపున మా ప్రతినిధులు పాల్గొని సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఆర్డీవోలు కోదాడ సూర్యనారాయణ ,హుజూర్‌నగర్,శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మసూద్‌రాజు,జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్,వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి.వెంకటరమణ డాక్టర్ జయ శ్యామ్‌సుందర్, డాక్టర్ నాజియా, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, జిల్లా మీడియా అధికారి అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలో ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ శ్రీకాంత్ మండలపరిధిలోని వేపలసింగారం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని ఏరియాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాకేష్ వైద్యఖర్చులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మెట్టు రాకేష్ కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటివద్దనే ఉంటున్నాడు.మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు రాకేష్‌ను పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్య ఖర్చుల నిమిత్తం లారీ యూనియన్ అసోసియేషన్ తరుపున రూ.10వేల నగదును బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య, రూపని దుర్గయ్య, వంగూరి మల్లేష్, పాకాల నాగరాజు, పొలిమేర గాలయ్య, ఈరమల్ల ముత్యాలు, మెట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన నెల్లిబండ జాతర మహోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నెల్లిబండ జాతర మహోత్సవం మంగళవారం ముగిసింది. పసుపు, కుంకుమలతో కూడిన చంద్రపటం వేసి వేడుకలు ముగిసినట్లు ఆలయచైర్మెన్ యానాల యాదగిరిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ఓటర్లు ఓటేసే సమయంలో నిబంధనలు పాటించాలి

- వాయిలెట్ స్కెచ్‌పెన్నును మాత్రమే వాడాలి
- బ్యాలెట్ పేపర్ పై సంతకాలు.. అక్షరాలు రాయరాదు
- అభ్యర్థికి కేటాయించిన స్థలంలో 1,2,3, అంకెలనే వేయాలి
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వరంగల్,ఖమ్మం,నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉపఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే విధానాన్ని, పాటించాల్సిన నియమాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్‌పేపర్‌తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్‌పెన్నును మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యతా క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయాల్సి ఉంటుందన్నారు.ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్‌లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయాలని వెల్లడించారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, లేదా రోమన్ తరహాలో మార్క్ చేయవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ ఓటరు నోటాకు ఓటు వేయాల్సి వస్తే బ్యాలెట్ పేపర్ పై 1,2,ప్రాధాన్యతల తర్వాత 3 వ ప్రాధాన్యతా ఓటును నోటాకి ఎదురుగా మార్క్ చేయవచ్చని తెలిపారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలను కలెక్టర్ వివరిస్తూ బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదని, అలాగే బ్యాలెట్ పేపర్‌పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయడం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదని వెల్లడించారు. ఓటరు బ్యాలెట్ పేపర్‌పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని రాయకూడదని స్పష్టం చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదని పేర్కొన్నారు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదని, ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదని వెల్లడించారు.బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలని, అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వచ్చేలా నెంబర్ మార్కు చేయకూడదని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మల్లన్న విజయం ఖాయం

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సీపీఐ, ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని, గెలుపు కోసం సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో వచ్చిన ఈ ఉప ఎన్నికకు సీపీఐ రాష్ట్ర సమితిగా సంపూర్ణ మద్దతు ప్రకటించామని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన భయపడకుండా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర మల్లన్న వహించడని అన్నారు. 3 జిల్లాల్లో కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు కలిస్తే మల్లన్న విజయం తథ్యమని, ప్రశ్నించే గొంతుక మల్లన్నను గెలిపించడం కోసం సీపీఐ,కాంగ్రెస్ శ్రేణులు సమయాత్తం కావాలని సూచించారు.ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులను మోసం చేసిన విధంగా గతంలో ఏ ప్రభుత్వం మోసం చేయలేదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని ఆయన అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని అందుకోసం సీపీఐ, కాంగ్రెస్, సిపిఎం శ్రేణులు పనిచేయాలని పట్టభద్రుల హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నకు మెదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాల ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డా. కుడుదుల నగేష్,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, వెంకటరమణ,తూం బుచ్చిరెడ్డి, ఎండి. మైనోద్దీన్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య,పిఏ పల్లి ఎంపీపీ వల్లపు రెడ్డి, యునుస్, రవీంద్ర శర్మ నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, ఆంజనేయులు,జ్యోతి బస్, తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పోరాడిన భిక్షమయ్య

నవతెలంగాణ-గరిడేపల్లి



తాను నమ్మిన సిద్ధాంతం కోసం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సుందరి భిక్షమయ్య ఎర్రజెండా తరపున అలుపెరుగని పోరాటాలు చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పారేపల్లిశేఖర్‌రావు అన్నారు. మంగళవారం బొల్లేపల్లి శ్రీనివాస్‌అధ్యక్షతన భిక్షమయ్య 8వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా ఎత్తిన జెండా దించకుండా అలుపెరుగని పోరాటం చేశారన్నారు.గ్రామానికి 30 ఏండ్ల పాటు సర్పంచ్‌గా, పార్టీ మండల కార్యదర్శిగా నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టే దాంట్లో కీలక పాత్ర పోషించారన్నారు.ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.నాటి తరం నాయకులు ప్రజల కోసం నీతి, నిజాయితీగా పనిచేశారన్నారు.నేటి తరం నాయకులు ప్రజాధనాన్ని వృథా చేయడంతో వారిని మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మకంటి వెంకయ్య,ఎల్లావుల నారాయణ, సుందరి వీరరాఘవయ్య, సుందరి సత్యనారాయణ, జుట్టుకొండ శ్రీనివాస్, ఇండ్ల వెంకటేష్,బంగారు శ్రీనివాస్ ,దొంతగాని లక్ష్మయ్య, పెండెం ధనమూర్తి, ఆవుల సైదులు, పాలేలి రాఘవులు, కొత్తకొండ సైదులు, జుట్టుకొండ మట్టయ్య, జుట్టుకొండ రమేష్, నెంబర్ పోయిన వెంకన్న ,పిడమర్తి సైదులు, కొండ నరసయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, పాలేలి సూరయ్య, పాలెల్లి జంగయ్య, భూతం నాగరాజు, జుట్టుకొండ వీరస్వామి వారి కుటుంబ సభ్యులు జుట్టు కొండ సత్యనారాయణ, నాగలక్ష్మి, సుందరి రమాదేవి, సుందరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిహార అటవీ భూముల ప్రతిపాదనలపై సమీక్ష

- అటవీ భూములను పరిరక్షించాలి
- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పరిహార అటవీ భూముల నోటిఫికేషన్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపేందుకు జిల్లా అటవీ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నివేదికలు పంపాలని కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వివిధ పరిశ్రమలకు కేటాయించిన అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా అటవీ శాఖకు జిల్లాలోని నడిగూడెం, చింతలపాలెం మండలాలలో కేటాయించిన భూములను నోటిఫికేషన్ కొరకు ప్రతిపాదనలను కలెక్టర సమీక్షలో పలు సూచనలు చేశారు.జిల్లాలో ఉన్న అడవులను సంరక్షించాలని ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అటవీ ధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్,ఆర్డీఓ కోదాడ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ కోదాడ లక్ష్మీపతిరావు,నడిగూడెం తహసీల్దార్ హేమమాలిని,చింతలపాలెం తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుకల్యాణోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహస్వామి తిరుకల్యాణోత్సవాల ఏర్పాట్లను మంగళవారం హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రిజరిగే కల్యాణానికి వేలాదిమంది భక్తులు తరలి వస్తారని, వీవీఐపీ,వీఐపీ, సామాన్య భక్తులు వాహనాల నిలుపుస్థలాలను పరిశీలించామన్నారు.కల్యాణం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్వామివారి కల్యాణాన్ని విజయవంతం చేసేందుకు ఆయా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చామన్నారు.వీరివెంట తహసీల్దార్ మంగ,అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు,చెన్నూరు విజయ్ కుమార్,ఎస్సై రామాంజనేయులు ఉన్నారు.

25 నుండి 27 వరకు మద్యం దుకాణాలు బంద్

నవతెలంగాణ-భువనగిరి

ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 27వ తేదీన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ పురస్కరించుకొని 25వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు జిల్లాలో అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ చేయబడతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలను బంద్ చేయడం జరుగుతుందని, దీనిని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట పట్టణ కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన గొల్లపల్లి సత్తయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ మంగళవారం యాబై కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందులో ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం బాలు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, పుల్లంగారి వంశీ తదితరులు ఉన్నారు. గౌట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన వనం వెంకట నర్సు కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మిత్రులు ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య,గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం, బాలు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్,పుల్లంగారి వంశీ తదితరులు ఉన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పానుగుళ్ల వెంకటేశంగౌడ్ ఈనెల 12న అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడి నివాసానికి వెళ్లి వెంకటేశం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల ద్వారా సేకరించిన రూ.35వేల నగదును మృతుడి భార్య బాలమణి, కుమారుడు శివకుమార్‌లకు ఆర్థికసాయంగా అందజేశారు.వెంకటేశం మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన గ్రామానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహాగౌడ్, మాజీ సింగిల్విండో చైర్మెన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొయగూర నర్సింహా, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు మహ్మద్ వాజీద్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గోపగోని నర్సింహ, మాజీ కోఆప్షెడ్ సభ్యుడు బుస్సు భిక్షపతి, నాయకులు బొడిగె రవీందర్, అంతటి సత్తయ్య, యువజన నాయకుడు నమ్ముల అనిల్ గౌడ్, పానుగుళ్ల అశోక్ తదితరులు ఉన్నారు.

శిథిలావస్థకు చేరిన చెత్త సేకరణ రిక్షాలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వారీగా చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ మేరకు చెత్త సేకరణ రిక్షాల వినియోగం మూన్నాళ్ల ముచ్చటగా మిగిలింది. ప్రతి గ్రామపంచాయతీ సిబ్బందితో ఇంటింటికి చెత్తను సేకరించి రిక్షాల ద్వారా చెత్తను చేరవేసే నేపథ్యంలో ఈ రిక్షాలను వాడుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పంపిణీ చేసిన సమయంలో వీటి వినియోగం కొంత మేరకు బాగానే అనిపించింది. కానీ నేడు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో అవి వినియోగంలో లేక శిథిలావస్థలో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి పారిశుద్ధ్యంలో భాగంగా ట్రాక్టర్‌ను పంపిణీ చేసింది. దీనికి ప్రత్యక్షంగా పంచాయతీ సిబ్బంది కూడా కేటాయించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రిక్షాలు వినియోగంలో లేక శిథిలా వ్యవస్థకు చేరాయి. కనీసం గ్రామపంచాయతీ చిన్న చిన్న అవసరాలకు కూడా వీటిని వినియోగించుకోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఏండ్లు గడుస్తున్నా రిక్షాల పరిస్థితి శిథిలంగానే మారిందే తప్ప వీటి వినియోగం మాత్రం శూన్యంగా ఉంది. ఎంతో ఆర్భాటంగా పంపిణీ చేసిన రిక్షాలు ఇలా నిరుపయోగంగా మారడం ప్రజాధనాన్ని దుర్వినియోగం పరిచయడమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలవ్యవస్థలో ఉన్న రిక్షాలను తిరిగి వినియోగంలోకి తెచ్చి ప్రతి గ్రామపంచాయతీ పనులకు ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రేషన్ అక్రమదందాలను అరికట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-నిడమనూరు



నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో హాలియా కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ దందాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు ఆరోపించారు. రేషన్ డీలర్లు కార్డుదారుల నుండి బియ్యంకు బదులుగా డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని అక్రమార్గంగా రైస్ మిల్లులకు చేరవేస్తున్నారని వారు ఆరోపించారు. చౌక ధరల దుకాణంలో కార్డుదారుల నుండి చౌకగా బియ్యాన్ని కేజీ పది రూపాయలకు కొనుగోలు చేసి అధిక ధరలకు అక్రమ మార్గంలో రైస్ మిల్లులో అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ హైటెక్ దందాలకు పాల్పడుతున్నారని వారన్నారు. కొందరు స్థానిక రైస్ మిల్లులలో మరికొందరు సరిహద్దులు దాటిస్తున్నారని ఈ దందాలలో ఎవరి స్థాయిలో వారు చిన్న పెద్ద తేడా లేకుండా పలుకుబడి ఉపయోగించుకొని కొందరు వ్యవస్థలని మేనేజ్ చేస్తూ కొందరు గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి వారి పని వారు చేసుకుని పోయారని పేర్కొన్నారు. ఈ దందా గత పది సంవత్సరాలుగా విచ్చలవిడిగా కొనసాగిందని వారన్నారు. సివిల్ సప్లయ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఇందులో మీడియా పలుకుబడి కలిగిన వారు రాజకీయ నాయకుల అండదండలు ఉండడం తో అక్రమ రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లిందని అక్రమ దందాలకు పాల్పడిన ఎంతటి వారినైనా వదలకుండా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరి పుల్లయ్య పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల కరపత్రం విడుదల

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవం, శ్రీ హనుమాన్ జన్మదిన మహోత్సవ కరపత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈనెల 30 నుండి జూన్ ఒకటో తేదీ వరకు మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కోటగిరి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ గజ్జల సూర్య ప్రకాష్‌రావు, ప్రతినిధులు వీరవెల్లి రఘునాథ్, చందా కృష్ణయ్య, గర్రె శ్రీనివాస్, పబ్బతి వెంకన్న, బచ్చు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

- కలెక్టరు హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-బొమ్మలరామారం



ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని మర్యాల గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రిజిష్టర్లను, లారీల రవాణ వివరాలను,ధాన్యం త్వరగా లారీలకు ఎత్తి మిల్లులలో త్వరగా అన్ లోడ్ చేయాలని, కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం రైతులతో మాట్లాడారు. రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనలు చెందవద్దని అన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్, సెంటర్ నిర్వాహకులు బాబు, వెంకటేష్ ఉన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్థంతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని కనకదుర్గమ్మ గుడి సెంటర్లో మంగళవారం భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, గంటా శ్రీనివాస్‌రెడ్డి, రేముడాల మధు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.